మీరే రిపోర్టర్ | క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి వార్తలు పంపండి

# G న్యూస్
Telugu Daily

| కరీంనగర్ | సంపుటి : 1 | సంచిక :64| బుధవారం |11 ఫిబ్రవరి 2026 | | పేజీలు : 08 | వెల : 5



వాంటెడ్ రిపోర్టర్స్

ఆంధ్ర, తెలంగాణ, రాష్ట్రాల్లో విస్తరిస్తున్న G NEWS తెలుగు డిజిటల్ దినపత్రిక, ఛానల్ లో పనిచేయుటకు జిల్లా ఇన్-చార్జిలు, నియోజకవర్గ, మండలాల రిపోర్టర్లు కావలెను..

పూర్తి వివరాలకు
9581766888
వాట్సాప్ చేయండి


# వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

- వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
- వస్త్ర పరిశ్రకు కూడా కోలుకోలేని నష్టం
- ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు



భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. 4



ఆ పుస్తకం ఇంతవరకు
## పబ్లిష్ కాలేదు
పుస్తక వివాదంపై స్పందించిన
మాజీ ఆర్మీ చీఫ్ 4

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం

- నోటీసులో సాంకేతిక లోపం.. సవరించి అందజేత

4



# నేడే మున్సి 'పోల్'!




## 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తెలంగాణలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే.. నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. మిగతా 2 లో

మక్తల్ ఆరోవార్డు అభ్యర్థి
## మహాదేవప్ప ఆత్మహత్య
ఎన్నికకు ఒక్కరోజు ముందే ఉరేసుకుని మృతి 2



## పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- 3 వేల అదనపు బలగాలతో బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై
## సమగ్ర దర్యాప్తు
డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి





# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే

- సొమ్ములు మావి.. గొప్పలు మీవా?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

2

కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

- వారికి బకాయిలు వెంటనే చెల్లించండి
- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.



.. వివరాలు 2లో



ఎన్నికలకు ఒకరోజు ముందు
## అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి యత్నంతో ఉద్రిక్తత

3

ఎన్నికల్లో అధికార
## దుర్వినియోగం
కాంగ్రెస్ చర్యలపై ఈసీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

.. వివరాలు 3లో

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

- చోద్యం చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
- మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు

3



# కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి

సీఎస్ కె. రామకృష్ణా రావు 2



సిద్దిపేటకే నిధులు విడుదలలో
## ఆంతర్యం

- హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
- మరోమారు విమర్శలు గుప్పించిన కవిత

3



# హ్యూమన్ ట్రాఫికింగ్

- అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది
- అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

.. వివరాలు 4లో





# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

## వారికి బకాయిలు వెంటనే చెల్లించండి

## సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి10 :** రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు. జీవితం మలి సంధ్యలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే మానసిక వేదనకు గురిచేస్తుండటం క్షమించరానిదన్నారు. ముక్కూమొహం తెలియని వృద్ధులు కష్టాల్లో ఉంటేనే చేతనైనంత సాయం చేయాలని భావించే గొప్ప మానవతా హృదయం ఉన్న తెలంగాణ సమాజం మనదని ఆయన చెప్పుకొచ్చారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే వారికి బెనిఫిట్స్ అన్నింటినీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని కేంద్ర మంత్రి ÷ర్ అయ్యారు. దీనిని తక్షణమే అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేసేందుకు వెనకాడబోమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# కొండాపూర్‌లో జంగమోని కుంటకు మోక్షం

## మట్టి నింపి ఆక్రమించిన భూమి స్వాధీనం

## హైడ్రా చర్యలతో స్థానికుల హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** హైదరాబాద్ కొండాపూర్ ప్రాంతంలో ఉన్న జంగంకుంట ఆక్రమణలపై హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. సుమారు రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడుతూ.. అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టింది. శేరిలింగం పల్లి మున్సిపల్ కార్యాలయం- మదీనగూడ మార్గంలో జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. సర్వే నెంబర్ 134 పరిధిలో ఉన్న జంగమోనికుంటను పూర్తిగా మాయం చేస్తూ.. ఆక్రమణదారులు మట్టితో నింపి చదును చేసినట్లు అధికారులు గుర్తించారు. జంగమోనికుంట చెరువును నాశనం చేసి భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేసినట్లు హైడ్రా గుర్తించింది. ఈ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. హైడ్రా బృందం రెవెన్యూ అధికారులతో కలిసి జంగమోనికుంట వద్ద జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, భూమి స్థితిగతులను పూర్తిగా పరిశీలించింది. అక్రమ కబ్జాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసుల సహకారంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను హైడ్రా సిబ్బంది ప్రారంభించింది. భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, జల వనరులను రక్షించడమే లక్ష్యంగా హైడ్రాపై ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# పీఎంజీఎస్‌వై నిధుల మంజూరుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి

## సీఎస్ కె. రామకృష్ణా రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రోడ్ కనెక్టివిటి లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో పీఎంజీఎస్‌వై 4వ దశ పనుల మంజూరుకై పంపే ప్రతిపాదనలపై రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ లతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, పీఎంజిఎస్‌వై లో భాగంగా ఇప్పటి వరకు మూడు దశలలో రాష్ట్రానికి మంజూరైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేశామని, ఈ పథకం నాలుగవ దశ క్రింద రాష్ట్రంలో పక్కా రహదారులు లేని 227 ఆవాసాలల్లో 642.23 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అయితే, వీటిలో, 34 పనులకు గాను 148 కిలోమీటర్లకు అటవీ శాఖ అనుమతులు పొందాల్సి ఉందని, ఈ మార్గాల్లో బ్రిడ్జిల నిర్మాణ పనులకు సంబంధించి మరో వారం రోజుల్లో డీపీఆర్ లను పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

# గోషామహల్‌లో నగదు పట్టివేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** గోషామహల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో నగదు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం గోషామహల్ గ్యాన్‌బాగ్ కాలనీలోని గోకుల్ గోల్డ్ ఎలక్ట్రిక్ ఐటమ్స్ షాప్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచులతో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వీరిని ఆపి పరిశీలించగా.. సంచుల్లో భారీగా డబ్బు ఉన్నట్లు బయటపడింది. తనిఖీలో మూడు సంచుల్లో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం నగదు విలువ రూ.76,87,650గా నిర్ధారణైంది. నగదు తరలింపు తీరు అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. అనుమానితులను జ్యోతిరామ్, గణపతి రామ్, మహేందర్‌గా పోలీసులు గుర్తించారు. ముగ్గురినీ గోషామహల్ పోలీస్‌స్టేషన్ కు తరలించి నగదుపై విచారణ చేపట్టారు. విచారణ సమయంలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు నగదుకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను సమర్పించలేక పోయారు. దీంతో నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ.. స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అక్రమ నగదు తరలింపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉత్కంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్




బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# మున్సిపల్ పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు



చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



**హైదరాబాద్, ఫిబ్రవరి 10 :** దేశానికి అధికంగా ఆదాయం సమకూర్చుతున్న దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆర్థిక వివక్ష చూపుతోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు. ఇది కేవలం ఆర్థిక అన్యాయం మాత్రమే కాకుండా, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్షగా అభివర్ణించారు. 'వికసిత్ భారత్' అంటూ గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రత్యేకించి తెలంగాణ పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని మంత్రి ఆరోపించారు. 2018ఉ19 నుంచి 2022ఉ23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్రం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లయితే, అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచే రూ.22.86 లక్షల కోట్లు వచ్చాయని తెలిపారు. అయినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు తిరిగి ఇచ్చిన నిధులు కేవలం 16.3 శాతమేనని గణాంకాలను వెల్లడించారు. పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పరిశీలిస్తే కేంద్రం ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు మాత్రమే ఇస్తూ, బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు మాత్రం రూపాయికి రూ.4 చొప్పున ఇస్తున్నారని విమర్శించారు. ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తరఉదక్షిణ రాష్ట్రాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్రమాదకర ధోరణిగా అభివర్ణించారు. 2024ఉ25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.1,33,208 కోట్ల పన్నులు చెల్లించగా, కేంద్రం నుంచి రాష్ట్రానికి పన్నుల వాటాగా రూ.27,050 కోట్లు, గ్రాంట్లుగా రూ.7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపంలో రూ.16,762 కోట్లు మాత్రమే వచ్చాయని, మొత్తం కలిపి రూ.51,725 కోట్లేనని పార్లమెంట్ సాక్షిగా వెల్లడైందన్నారు. పథకాల రూపంలో వచ్చే నిధులను కలిపితేనే ఈ మొత్తం వస్తోందని, స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మరింత తక్కువగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణకు ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని, అలాగే 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పక్కన పెట్టడం వల్ల రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యానికి తీవ్ర దెబ్బ తగిలిందని తెలిపారు. రంగాలవారీగా, ప్రత్యేక గ్రాంట్లలో కోత వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదని, కేంద్రంలోని పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితమని విమర్శించారు. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, కేంద్రంపై ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే ఇందులో కనిపిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ అస్తిత్వాన్ని నిలబెట్టుకునేందుకు, అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు ఇవ్వడం ద్వారా రాజకీయ శిక్ష విధిస్తున్నారని ఆరోపించారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే తప్ప కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేవి కావని మంత్రి తేల్చిచెప్పారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఏనాడూ ప్రశ్నించలేదని, 'అన్ని తెచ్చాం, అన్నీ చేశాం' అంటూ మాట్లాడటం వారి రాజకీయ పతనానికి నాందిగా మారుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలపై భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందన్నారు. ఇకపై రాజకీయంగా తెలంగాణను శిక్షించే బడ్జెట్లు మానుకుని, ఫెడరలిజాన్ని గౌరవించి రాష్ట్రానికి న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు. లేకపోతే 'వికసిత్ భారత్' నినాదంగానే మిగిలిపోతుందని హెచ్చరించారు.

# మక్తల్ ఆరోవార్డు అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య

## ఎన్నికకు ఒక్కరోజు ముందే ఉరేసుకుని మృతి

**మక్తల్, ఫిబ్రవరి 10:** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఆరో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారు జామున నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికుల తెలిపిన వివరాల మేరకు.. మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎస్టీలకు రిజర్వు కావడంతో ప్రధాన పార్టీలు ముగ్గురు సొంత అన్నదమ్ములనే రంగంలోకి దించాయి. ఇందులో భారతీయ జనతా పార్టీ నుండి మహదేవ్ (43), కాంగ్రెస్ నుంచి అతడి అన్న పోటీలో ఉండగా.. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారి తమ్ముడు నామినేషన్ ఉపసంహరణ రోజున పోటీ నుంచి తప్పుకున్నాడు. పోటీలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అయితే, నిన్నటి నుంచి డబ్బు, మద్యం పంపిణీ జరుగుతుండడంతో.. 6వ వార్డులోనూ పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులు కోరినట్లుగా సమాచారం. తాను లక్ష రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలను.. మిగతాది తన వల్ల కాదని సోమవారం పార్టీ శ్రేణులకు ఆయన తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఒత్తిడికి గురైన మహదేవప్ప ఈరోజు తెల్లవారుజామున తన ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. మహదేవప్ప ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థి కావడంతో ఆ వార్డులో ఎన్నిక వాయిదా పడింది. మహదేవ్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల



వేధింపులతోనే మహదేవ్ ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు..

# అక్రమంగా కృష్ణా నీటి తరలింపు

- చోద్యం చూస్తున్న రేవంత్ రెడ్డి
- బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
- మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి10:** కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు. ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవుసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు,

హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

- రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

## మహదేవప్ప మృతి అత్యంత బాధాకరం

**మంత్రి బెదిరింపులే కారణమన్న రామచంద్ర రావు**



హైదరాబాద్, ఫిబ్రవరి 10: మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుడి వేధింపులకు నిండు ప్రాణం బలైంది. ఈ ఘటనకు కారణమైన మంత్రి శ్రీహరిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలి. ఈ ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. లేనిపక్షంలో భాజపా కార్యకర్తల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుంది‘ అని రామచందర్‌రావు అన్నారు.

## ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

**రెండ్రోజుల సెలవులకు తోడు కలసి వచ్చిన శని,ఆదివారాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 10: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేలు స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూల్‌లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాలో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల పక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్‌లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు పక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్‌లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ పక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్‌లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

**ఓటు హక్కు వినయోగించుకునే వెసులుబాటు**

**ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు**

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. రేపు (ఫిబ్రవరి 11) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసేయడంతో పాటు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోనున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## నేటినుంచి ఆర్‌ఆర్‌బి పరీక్షలు

**విజయవాడ, ఫిబ్రవరి 10:** దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్‌ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్‌ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక పక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 సబ్జెక్టులకు ఈ పరీక్ష జరనుంది.



## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

- హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
- మరోమారు విమర్శలు గుప్పించిన కవిత

**హైదరాబాద్,ఫిబ్రవరి10 :**

కేవలం సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:**



ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ఊాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

## మహదేవప్ప ఆత్మహత్యపై విచారణ చేయాలి

**మాఫియా రాజకీయాలతోనే ఆత్మహత్య**

**కుటుంబ సభ్యులకు బిజెపి నేతల పరామర్శ**

**మక్తల్,ఫిబ్రవరి10 :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపి డికె అరుణతో కలసి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలన్నారు. ఆత్మహత్యకు వేధింపులే కారణమని అన్నారు. ఇదిలావుంటే మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని ఎంపి డికె అరుణ మండిపడ్డారు. 'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులొచ్చాయి. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.




సంపాదకీయం

# ఎన్నికలంటే.. డబ్బున్నోళ్ల దందా!

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లళెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకలయ్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం

- నోటీసులో సాంకేతిక లోపం.. సవరించి అందజేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు ఇచ్చిన నోటీసులో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆ లోపాన్ని సరిచేసి విపక్ష ఎంపీలు తిరిగి నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. విపక్షాల నోటీసును పరిశీలించాల్సిందిగా లోక్‌సభ సెక్రటేరియట్‌ను ఓం బిర్లాను ఆదేశించడంతో ఈ సాంకేతిక లోపం బయటపడింది. విపక్షాలు మొదట ఇచ్చిన నోటీసులో 2026 సంవత్సరానికి బదులుగా 2025 సంవత్సరం అని ఉంది. వెంటనే పొరపాటును సరిచేసి రెండోసారి అవిశ్వాస తీర్మానం నోటీసును లోక్‌సభ సెక్రటరీకి విపక్షాలు అందజేశాయి. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.



పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది.

## స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడుతున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు.

# ఆ పుస్తకం ఇంతవరకు పబ్లిష్ కాలేదు

## పుస్తక వివాదంపై స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** మాజీ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణె మంగళవారం తన పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టనీ' పుస్తక వివాదంపై తొలిసారిగా స్పందించారు. ప్రచురించబడని పుస్తకంపై ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వివాదం చెలరేగింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ పుస్తకంలో, మోడీ ప్రభుత్వం చైనాతో ఘర్షణ సమయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదని ఉందని ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నరవాణె మౌనాన్ని వీడారు. 'ఇది పుస్తక స్థితి' అని పుస్తక పబ్లిషర్ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా సోషల్ మీడియా పోస్టును ఆయన షేర్ చేశారు. 'ఈ పుస్తకం ప్రచురణ హక్కులు తమవేనని, పుస్తకం ఇంకా ప్రింటింగ్‌కు వెళ్లలేదని, ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ లేదా ఏ రూపంలోనూ మేము ఎక్కడా విడుదల చేయలేదని పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా వెల్లడించింది. ఇదే సమయంలో ఇంటర్నెట్‌లో సర్క్యూలేట్ అవుతున్న అనధికారిక ప్రింట్లు కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తాయని, వెంటనే వాటిని ఆపాలని చెప్పింది. ఇప్పుడు ఇదే విషయాన్ని నరవాణె కూడా చెబుతున్నారు. కొన్ని రోజులు క్రితం రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఈ పుస్తకం కాపీని చూపిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2020 లడఖ్‌లో భారత్-చైనా ఘర్షణ సమయంలో భారత ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించలేదనే విషయాలు ఇందులో ఉన్నాయని ఆరోపణలు చేశారు. ఈ పుస్తకం అధికారికంగా విడుదల కాలేదని చెబుతూ లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ పుస్తకంలోని భాగాలను చదివేందుకు అనుమతించలేదు. మరోవైపు, ఇంకా పబ్లిష్ కాని పుస్తకం అక్రమంగా పంపిణీ చేయడంపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.






# అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

- వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
- వస్త్ర పరిశ్రకు కూడా కోలుకోలేని నష్టం
- ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ÷ారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును



నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స్' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ ? అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగుమతులకి సున్నా శాతమే పన్నులు విధించగా.. భారత్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శించారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. జాతీయ ప్రయోజనాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమా అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని విమర్శించారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై స్టింగ్ ఆపరేషన్..

## అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది

## అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** అమెరికాలో జార్జియా రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తెలుగు వ్యక్తి చాడ సుహృత్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అట్లాంటా శివారు ప్రాంతాలైన శాండీ స్ప్రింగ్స్, డన్వుడీ పోలీసులు సంయుక్తంగా అండర్ కవర్ ఆపరేషన్ ఆపరేషన్ నిర్వహించిన వీరిని పట్టుకున్నారు. మానవ అక్రమ రవాణా, వ్యభిచార ముఠాలపై మానవ అక్రమ రవాణా లక్ష్యంగా జనవరి 29, 30వ తేదీల్లో ఆపరేషన్ శాండీ స్ప్రింగ్స్ గార్డియన్ పేరుతో అమెరికాలో పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. అట్లాంటాలోని పవర్స్ ఫెర్రీ రోడ్డు సమీపంలోని హోటళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. అక్రమంగా లైంగిక కార్యకలాపాలకు పాల్పడటం, వ్యభిచారం కోసం సంప్రదించడం వంటి నేరాలు కింద 8 మందిని పట్టుకున్నారు. వీరిపై సొలిసిటేషన్ ఫర్ ఇల్లిసెట్ సెక్సువల్ యాక్ట్ కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. కాగా,



సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగువారు ఇలాంటి నేరాల్లో పట్టుబడటం ఇప్పుడు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టయిన చాడ సుహృత్ రెడ్డిది తెలంగాణలోని వరంగల్‌గా తెలుస్తోంది. 2020లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. 2022లో అమెరికాలోని అరిజోనా స్టేట్ ఆఫ్ యూనివర్సిటీలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై ఎంఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. వ్యభిచారం కింద అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు రుజువైతే ఏడాది పాటు జైలుశిక్షతో పాటు రూ.90 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## 49వ డివిజన్‌లో ఎగరనున్న బీజేపి జెండా




**జీ న్యూస్ కరీంనగర్**

ఒక్కసారి అవకాశం ఇవ్వండి..49వ డివిజన్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపి పార్టీ 49వ డివిజన్ అభ్యర్థి ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ఓటర్లను కోరారు. గత పాలకులు ఓట్ల కోసం హామీలు ఇచ్చి, ఎక్కడి సమస్యలను అక్కడే వదిలేశారన్నారు. డివిజన్‌లో అభివృద్ధి చేసి కార్పోరేషన్‌లోనే ఆదర్శంగా ఉండేలా పాటుపడతానన్నారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తానన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమర్ అండతో కేంద్రం నుండి నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. వారంలో ఒకరోజు డివిజన్‌లో ప్రజావేధిక ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 49వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో మద్దతు తెలుపుతూ లక్ష్మీ ప్రకాష్‌ను గెలిపిస్తామని హామీ ఇస్తుండటంతో 49వ డివిజన్‌లో బీజేపి జెండా ఎగరటం ఖాయం కనిపిస్తుందని తెలస్తుంది..





# అల్ఫోర్స్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోల వేడుకలు..

కరీంనగర్ ప్రతినిధి/ప్రజా రక్షణ : విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా సాధన చేగ్సి ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల యొక్క కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ శివారులో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాతకు పూజ ఆచరించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించడమే కాకుండా అమలుపరచాలని తద్వారా వారికి ప్రత్యేకమైన గుర్తింపు రావడమే కాకుండా ఉపాధ్యాయులు సైతం అన్ని వేళల్లో సహాయ సహకారాలు అందిస్తారని మరియు పలు విషయాలలో నిపుణులుగా తయారుచేస్తారని వారు చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని మరియు ఆ ప్రోత్సాహంతో వారు ఏర్పరచు కున్నటువంటి లక్ష్యాలను చాలా సులభంగా చేదించగలుగుతారని అభిప్రాయ పడ్డారు.రానున్నటువంటి 10వ తరగతి పరీక్షల్లో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటి అత్యుత్తమ మార్కులను సాధించాలని వారు ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటువంటి ఈ పరీక్షల్లో ప్రతిభ చాటిన వారికి చాలా అవకాశాలు ఉంటాయని మరియు ఉపకార వేతనాలను సైతం మ పొందవచ్చని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు, నాటికలు, ముఖ్యంగా బడిపంతులు గొప్ప పంతులు నాటిక అత్యంతం ఆకట్టుకున్నది.ప్రధానంగా విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో స్థిరపడేందుకు ప్రోత్సాహం అందిస్తున్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారిని 10వ తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని విషయాలలో ఉత్సాహ పరుస్తూ చదువులో రాణింప చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధం

- **మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, ఫిబ్రవరి 10 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయు ధన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు 90 శాతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని, అర్బన్ ప్రాంతాల్లో రేపు మున్సిపల్ ఎన్నికలు జరగనుండడంతో ప్రతి ఒక్కరు ప్రజాస్వా మ్యాన్ని గౌరవసిస్తూ ఓటు హక్కు వినియో గించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా తెలంగాణ మంత్రిగా పంచా యతీ రాజ్ , మున్సిపల్ చట్టాలు గౌరవించే వ్యక్తిగా పట్టణ ప్రాంతాలు ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లో జీవన స్థితీగతులు, తాగునీటి సరఫరా ,డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్,వెస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సమగ్ర ఆలోచనతో ఉందని అయన అన్నారు. గత 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదు.. మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.. హుస్నాబాద్ పట్టణంలో 600 ఇల్లు ఇచ్చాం.. దీని ద్వారా ఇందిరమ్మ ఇళ్ల ద్వారా మేస్త్రి , వండ్రంగి ఇతర కులాలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు.. ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి ,సంక్షేమం రెండు జోడెద్దుల్లా రెండు కళ్ల లా పని చేస్తుంది ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ అందిస్తున్నామని, రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం.. మరింత అభివృద్ధి పదంలో పయనించాలంటే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలవాలని ఈ సందర్భంగా అయన పిలుపునిచారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ కలవడం వల్ల 8 ఎంపీ సీట్లు గెలిచారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మున్సిపాలిటీ లకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదు.. మనకు రావాల్సిన వాటాగా కూడా నిధులు ఇవ్వడంలేదని అన్నారు. అభివృద్ధి , మౌలిక సదుపాయాలుతో అర్బన్ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని, స్థానిక ఏమ్మేలేగా మంత్రిగా హుస్నాబాద్ ను అభివృధి పథంలో నిలిపేం దుకు రేపు జరిగే మున్సిపల్ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థులను గెలిపించాలని అయన ఈ సందర్భంగా కోరారు.



## మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

- పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10 : సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మంగళవారం సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్ధేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 BNSS (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు. ప్రజా స్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి, ఇన్స్పెక్టర్ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

- రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి 10 : రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్థాయి కరాటే 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా విద్యార్థి,విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. కరాటే పోటీలలో జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ను అభినందించారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ విజేత సహస్ర, సిల్వర్ మెడల్ విజేతలు sd.అహ్మద్, హర్షవర్ధన్ సాహితి, శివ వర్ధిని లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్, కేంద్రాలను పరిశీలించిన మంచిర్యాల డీసీపీ

మంచిర్యాల, ఫిబ్రవరి 10 : మున్సిపల్ ఎన్నికల నిర్వహణతో పాటు అనంతర కార్యక్రమాలకు సంబంధించిన అవసర చర్యలు చేపట్టుతున్నామని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు, బెల్లంపల్లి, రామక్రిష్ణ పూర్, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మందమర్రి సీఐ రమేష్, శ్రీరాంపూర్ సీఐ శ్రీలత, పోలింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పాఠశాలలోని గదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించి ఓటర్లు ఓటు వినియోగించుకునే రూమ్లో విద్యుత్ వెలుగు స్పష్టంగా ఉండాలని గాలి వెలుతురు స్పష్టంగా వచ్చేలా ఉండాలని, అలాగే తాగునీరు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛయుతమైన వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.మరింత పగడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచనలు అందించారు.

## మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు అయింది
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, ఫిబ్రవరి 10 : సెలవు రోజు అని ఇతర పనులకు వెళ్లకుండా మున్సి పాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును విని యోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మాట్లాడు తూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొని 100శాతం ఓటింగ్ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధానమంత్రి కైనా.. సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి భయం గాని, పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని, ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ఓటింగ్ నమోదయిందని, మున్సిపాలిటీలలో 100శాతం ఓటింగ్ నమోదు కావాలని కోరారు.


## ఉచిత వైద్యం మెగా శిబిరం



కరీంనగర్ ,ఫిబ్రవరి10 : ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 90వ వార్షికోత్సవ సందర్భంగా కరీంనగర్ బ్రాంచ్ నందు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం మెగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అందులో బ్రాంచ్ మేనేజర్ హారిక మరియు బ్రాంచ్ సిబ్బంది బ్రాంచ్ కస్టమర్లు తోపాటు ప్రజలు పాల్గొనడం జరిగింది.ఈ సేవలలో బీపీ షుగర్ ఈసీజీ లాంటి పరీక్షలను కస్టమర్లకు ఉచితంగా చేయించడం జరిగింది. ఇందులో విజయ పౌల్ట్రీ ఫాం ప్రొప్రైటర్ మరియు చిందం శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

## కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి.

- ఫిబ్రవరి -12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.
- హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్



కరీంనగర్ ,ఫిబ్రవరి 10 : హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీర్ రెడ్డి కి,ఏజిల్ సంస్థ యాజమాన్యానికి ఫిబ్రవరి 12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో హాస్పిటల్ కార్మికులు పాల్గొంటున్నారని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్మికులు అందరు ఫిబ్రవరి 12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో జయప్రదం చేయాలనీ బండారి శేఖర్ పిలుపునిచ్చారు.కార్మికుల ఒక్క నెల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పటల్ ఏజెన్సీల ను రద్దు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలనీ ఫిబ్రవరి 12న దేశవ్యపిత సమ్మె అన్ని కార్మిక సంఘాలు నిర్వహిస్తున్నాయి ఈ సమ్మెలో ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టియుసిసి) సమ్మెలో భాగస్వామ్యం ఉన్నదని తెలిపారు.కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి.కనీస వేతనం రూ.26,000 లుగా నిర్ణయించాలి. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. వి.బి.జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి. నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలి.విద్యుత్ (సవరణ) బిల్లు – 2025 ను రద్దు చేయాలి.ఇన్సూరెన్స్ రంగంలో 100 ఎఫ్ఎఐని రద్దు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రరిశ్రమలను ప్రైవేటీకరించరాదు. ఎం.వి.యాక్ట్ – 2019 సవరించాలని తదితర డిమాండ్స్ తో సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రంలో యూనియన్ కార్యదర్శి కళావతి, నాయకులు రమేష్, తిరుపతి, రాజయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 10 : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజున మెట్పల్లి, కోరుట్ల జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్, బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని మరియు ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట మరియు భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత



పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు. భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లకు ఎన్నికల సామాగ్రి తో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల మరియు మెట్ పెల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు కలరు. ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బందోబస్తులో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం

- అదనపు ఎస్పీ అదనపు ఎస్పీ మహేందర్

మెదక్, ఫిబ్రవరి 10 : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారు ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి తూప్రాన్ లోని నోబెల్ ఫార్మసీ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పూర్తి అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన ప్రాంతాలను వదలకుండా అప్రమత్తంగా




ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో క్యూలలో ఉంచి, అనుమతిలేని వ్యక్తులను పోలింగ్ కేంద్రల పరిసరాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల ఆంక్షలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఓటర్లు సెల్ ఫోన్లు లేదా ఇతర వస్తువులు తీసుకువస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తరలింపులో రూట్ మొబైల్ పోలీస్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ సామగ్రిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చడంతో పాటు పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్లకు తరలించే సమయంలో పూర్తి భద్రత కల్పించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా, గొడవలు జరిగినా, గుంపులు గుమికూడినా వెంటనే ఉన్నతాధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని, ఎన్నికల భద్రత సమష్టి బాధ్యత అని అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తూప్రాన్ ఆర్డి ఓ జయచంద్ర రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- వేములవాడ, సిరిసిల్ల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

వేములవాడ/సిరిసిల్ల, ఫిబ్రవరి 10 : మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని



వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశా మని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.



**ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**



ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(RGI) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.




# న్యూజిలాండ్ వీరవిహారం
# యూఏఈ చిత్తు

## రికార్డు భాగస్వామ్యంతో చెలరేగిన సీఫెర్ట్, అలెన్

## పది వికెట్ల తేడాతో కివీస్ ఘన విజయం

**చెన్నై, ఫిబ్రవరి 10:** టీ–20 ప్రపంచకప్ 2026లో భాగంగా మంగళవారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్–డి పోరులో న్యూజిలాండ్ జట్టు యూఏఈపై పది వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ జట్టు, వికెట్ నష్టపోకుండానే కేవలం 15.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి రికార్డు సృష్టించింది. ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగి యూఏఈ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. ఈ విజయంతో న్యూజిలాండ్ జట్టు టోర్నీలో తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానానికి చేరుకుంది.

### కివీస్ ఓపెనర్ల విధ్వంసం

రికార్డుల మోత లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ మొదటి బంతి నుండే దూకుడుగా ఆడారు. యూఏఈ బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా మైదానం నలువైపులా బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా టిమ్ సీఫెర్ట్ కేవలం 42 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 89 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరోవైపు ఫిన్ అలెన్ కూడా తగ్గకుండా 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 84 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. వీరిద్దరూ కలిసి మొదటి వికెట్‌కు అజేయంగా 175 పరుగులు జోడించారు. ఇది టీ–20 ప్రపంచకప్ చరిత్రలోనే ఏ వికెట్‌కైనా అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. వీరి ధాటికి యూఏఈ బౌలర్లు చేతులెత్తేశారు.

### యూఏఈ పోరాటం..వసీం, షరాఫు మెరుపులు

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యూఏఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్ ఆర్యన్ శర్మ త్వరగానే వెనుదిరిగినప్పటికీ, కెప్టెన్ ముహమ్మద్ వసీం, అలీషాన్ షరాఫు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 107 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వసీం 45 బంతుల్లో 66 పరుగులు చేసి అజేయంగా నిలవగా, షరాఫు 47 బంతుల్లో 55 పరుగులు చేశాడు. చివరి ఓవర్లలో మయాంక్ కుమార్ ధాటిగా ఆడటంతో యూఏఈ గౌరవప్రదమైన స్కోరును సాధించగలిగింది. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ రెండు వికెట్లు తీయగా, కెప్టెన్ మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ తలో వికెట్ దక్కించుకున్నారు. గ్లెన్ ఫిలిప్స్ వేసిన ఒక ఓవర్‌లో 27 పరుగులు రావడం యూఏఈ స్కోరు వేగం పెరగడానికి కారణమైంది.

### అనుభవలేమి కొంపముంచింది

ఈ మ్యాచ్‌లో యూఏఈ బ్యాటింగ్ విభాగం పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం ఘోరంగా విఫలమైంది. అంతర్జాతీయ స్థాయి బ్యాటర్లైన సీఫెర్ట్, అలెన్‌లను అడ్డుకోవడంలో యూఏఈ బౌలర్లు తేలిపోయారు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడాన్ని కివీస్ ఓపెనర్లు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. మరోవైపు న్యూజిలాండ్ బౌలర్లు ఆరంభంలో వికెట్లు తీయలేకపోయినా, డెత్ ఓవర్లలో పరుగులను కొంతమేర నియంత్రించగలిగారు. ఈ ఘన విజయంతో న్యూజిలాండ్ జట్టు నెట్ రన్ రేట్ భారీగా పెరిగింది. టిమ్ సీఫెర్ట్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# అమెరికాపై పాకిస్థాన్ ప్రతీకారం

- కొలంబో వేదికగా పాక్ స్పిన్నర్ల మాయాజాలం
- సాహిబ్‌జాదా ఫర్హాన్, ఉస్మాన్ తారిఖ్ అద్భుత ప్రదర్శన




**కొలంబో, ఫిబ్రవరి 10:** టీ–20 ప్రపంచకప్ 2026లో భాగంగా మంగళవారం కొలంబోలోని సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఉత్కంఠ పోరులో పాకిస్థాన్ జట్టు అమెరికాపై 32 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. గత 2024 ప్రపంచకప్‌లో అమెరికా చేతిలో ఎదురైన ఘోర పరాభవానికి పాకిస్థాన్ ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేయగా, ఛేదనలో అమెరికా జట్టు 8 వికెట్లు కోల్పోయి 158 పరుగులకే పరిమితమైంది.

### దూకుడుగా ఆరంభం.. తడబడిన ముగింపు

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ జట్టుకు ఓపెనర్లు శుభారంభం అందించారు. యువ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ అమెరికా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 41 బంతుల్లోనే 5 సిక్సర్లు, 6 ఫోర్లతో 73 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. మరోవైపు బాబర్ ఆజం 46 పరుగులతో (32 బంతులు) తన అనుభవాన్ని జోడిస్తూ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 81 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇన్నింగ్స్ చివర్లో షాదాబ్ ఖాన్ కేవలం 12 బంతుల్లో 30 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే చివరి రెండు ఓవర్లలో అమెరికా బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా షాడ్లీ వాన్ షాల్క్‌విక్ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాకిస్థాన్ చివరి 10 బంతుల్లోనే 5 వికెట్లు కోల్పోయి 200 పరుగుల మార్కును అందుకోలేకపోయింది.

### స్పిన్ ఉచ్చులో అమెరికా విలవిల

191 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన అమెరికాకు ఓపెనర్లు షయాన్ జహంగీర్ (49), ఆండ్రీస్ గౌస్ (13) పర్వాలేదనిపించే ఆరంభాన్ని ఇచ్చారు. పవర్ ప్లేలో అమెరికా బ్యాటర్లు ధాటిగానే ఆడినా, ఆ తర్వాత పాక్ స్పిన్నర్లు రంగప్రవేశం చేయడంతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. అరంగేట్రం స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్ తన మాయాజాలంతో అమెరికా బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. 4 ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు.

మధ్య ఓవర్లలో షాదాబ్ ఖాన్, మహమ్మద్ నవాజ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అమెరికా రన్ రేట్ భారీగా పడిపోయింది. శుభమ్ రంజనే (51) అర్ధసెంచరీతో ఒంటరి పోరాటం చేసినప్పటికీ, అతనికి మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. పాకిస్థాన్ బౌలర్లలో ఉస్మాన్ తారిఖ్ 3, షాదాబ్ ఖాన్ 2, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, నవాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయానికి ప్రధాన కారణం వారి స్పిన్ విభాగం. కొలంబో పిచ్‌పై బంతిని గిర్రున తిప్పుతూ అమెరికా బ్యాటర్లను కట్టడి చేయడంలో పాక్ బౌలర్లు పూర్తిగా సఫలమయ్యారు. అమెరికా బ్యాటర్లు పేస్‌ను సమర్థంగా ఎదుర్కొన్నా, నాణ్యమైన స్పిన్ బౌలింగ్‌ను ఆడటంలో తడబడ్డారు. ఈ విజయంతో పాకిస్థాన్ గ్రూప్–ఏ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని సూపర్–8 అవకాశాలను మెరుగుపరుచుకుంది.

పాకిస్థాన్ బ్యాటింగ్ లో సాహిబ్‌జాదా ఫర్హాన్ చూపిన తెగువ, బౌలింగ్ లో ఉస్మాన్ తారిఖ్ ప్రదర్శన జట్టుకు సానుకూల అంశాలుగా మారాయి. అమెరికా జట్టు ఓడినప్పటికీ, శుభమ్ రంజనే, షాడ్లీ వాన్ షాల్క్‌విక్ వంటి ఆటగాళ్ళ ప్రదర్శన ఆ జట్టు భవిష్యత్తుపై ఆశలు రేపుతోంది.

## కొలంబో విమాన టికెట్ల
# ధరలకు రెక్కలు

### ముంబయి నుంచి రౌండ్ ట్రిప్ ధర రూ. 60 వేలు

### మ్యాచ్ ఆడేందుకు పాక్ అంగీకారం.. మిత్రదేశాల చొరవతో వెనక్కి తగ్గిన పీసీబీ



**ముంబయి/కొలంబో, ఫిబ్రవరి 11:** ఐసీసీ మెన్స్ టీ 20 ప్రపంచకప్‌లో భాగంగా ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌పై పాకిస్థాన్ సానుకూల నిర్ణయం తీసుకుంది. దాయాది దేశంతో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమని పాక్ అధికారికంగా ప్రకటించిన వెంటనే విమాన టికెట్ల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. ముఖ్యంగా ముంబయి నుంచి కొలంబోకు వెళ్లే విమాన టికెట్ల ధరలు నిమిషాల వ్యవధిలోనే రూ. 10 వేల వరకు పెరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ముంబయి–కొలంబో–ముంబయి రౌండ్ ట్రిప్ టికెట్ ధర సుమారు రూ. 60 వేల వరకు చేరింది. ఇతర భారతీయ నగరాల నుంచి కూడా కొలంబో వెళ్లే విమాన టికెట్ల ధరలు అనూహ్యంగా పెరిగాయి.

భారత్‌తో మ్యాచ్ ఆడబోమని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం సోమవారం అధికారికంగా వెల్లడించింది. చర్చల ద్వారా సానుకూల ఫలితం రావడంతో పాటు మిత్రదేశాల విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గత కొన్ని రోజులుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఐసీసీ మధ్య ఈ అంశంపై విస్తృత చర్చలు జరిగాయి. భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ నిర్ణయంపై పునరాలోచించాలని శ్రీలంక, యూ ఏ ఈ బోర్డులు పీసీబీకి సూచించాయి.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమినుల్ ఇస్లామ్ కూడా పాకిస్థాన్‌ను మ్యాచ్ ఆడాలని కోరినట్లు వెల్లడించారు. ఈ విషయంలో శ్రీలంక ప్రధాని అనుర కుమార దిసానాయకే కూడా పాక్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం పేర్కొంది. దౌత్యపరమైన ఒత్తిళ్లు, క్రికెట్ బోర్డుల మధ్య జరిగిన చర్చల ఫలితంగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



# గంభీర్, సూర్యకు బీసీసీఐ షాక్

### కుటుంబ సభ్యులకు నో ఎంట్రీ

### ప్రపంచకప్ సమయంలో కఠిన నిబంధనలు సడలించేది లేదు

### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాజయం ఎఫెక్ట్.. జట్టు ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం

**ముంబయి, ఫిబ్రవరి 11:** ఐసీసీ టీ 20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ చేసిన విజ్ఞప్తిని బీసీసీఐ తిరస్కరించింది. ఈ మెగా టోర్నీ సమయంలో ఆటగాళ్ల కుటుంబ సభ్యులకు అనుమతి ఇవ్వాలన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అభ్యర్థనకు బోర్డు నో చెప్పింది. వ్యక్తిగత విషయాల కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని తేల్చిచెప్పింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాజయం తర్వాత బీసీసీఐ జారీ చేసిన కఠిన గైడ్‌లైన్స్‌ను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది.

విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యుల హాజరును పరిమితం చేయగా, దీర్ఘకాలిక టూర్లలో కూడా కొద్ది రోజులకు మాత్రమే అవకాశం కల్పించారు. ఒకవేళ కుటుంబ సభ్యులు వచ్చినా ఆటగాళ్లు సొంత ఖర్చులతో ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది తప్ప ఒకే గదిలో ఉండేందుకు అనుమతి లేదు. టీమ్ బస్సులోనే ప్రయాణం చేయాలని, వ్యక్తిగత వాహనాలపై నిషేధం ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. ప్రైవేట్ మేనేజర్లు, చెఫ్‌లకు హోటల్‌లో ప్రవేశం లేకపోవడం వంటి నిబంధనలు కచ్చితంగా అమలు కానున్నాయి.

అనధికారిక జట్టు సమావేశాలకు హాజరు తప్పనిసరి అని బోర్డు స్పష్టం చేసింది. ప్రపంచకప్ సమయంలో ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ కుటుంబాలను అనుమతించాలని మేనేజ్‌మెంట్ కోరినా బీసీసీఐ అంగీకరించలేదు. భారత జట్టు స్వదేశీ మ్యాచ్‌లను 5 నగరాల్లో ఆడనుండగా, పాకిస్థాన్‌తో మ్యాచ్ కొలంబోలో జరగనుంది. ఈ సమయంలో ఆటగాళ్లు పూర్తి ఏకాగ్రతతో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# నమీబియాపై నెదర్లాండ్స్ ఘన విజయం

- బాస్ డి లీడ్ వీరవిహారం
- 7 వికెట్ల తేడాతో గెలుపొందిన డచ్ జట్టు
- అజేయ అర్ధసెంచరీతో చెలరేగిన బాస్ డి లీడ్

**స్పోర్ట్స్ డెస్క్, ఫిబ్రవరి 11:** టి 20 ప్రపంచకప్ లో భాగంగా మంగళవారం జరిగిన గ్రూప్ దశ పోరులో నెదర్లాండ్స్ జట్టు నమీబియాపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆల్రౌండర్ బాస్ డి లీడ్ అద్భుత ప్రదర్శనతో డచ్ జట్టుకు సునాయాస విజయాన్ని అందించాడు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ కు దిగిన నమీబియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. నమీబియా బ్యాటర్లలో నికోల్ లోఫ్టీ ఈటన్ 38 బంతుల్లో 42 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. జానీ ఫ్రైలింక్ 26 బంతుల్లో 30 పరుగులు చేయగా, జేజే స్మిత్ 15 బంతుల్లో 22 పరుగులు జోడించాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్ 3 ఓవర్లలో కేవలం 13 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. బాస్ డి లీడ్ కూడా 3 ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసి నమీబియాను కట్టడి చేశాడు. ఆర్యన్ దత్ కు ఒక వికెట్ దక్కింది.

అనంతరం 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ మైఖేల్ లెవిట్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించాడు. తర్వాత వచ్చిన కొలిన్ అకర్‌మన్ 28 బంతుల్లో 32 పరుగులు చేసి ఇన్నింగ్స్ ను కుదుటపరిచాడు. అయితే ఈ మ్యాచ్ లో అసలైన హీరో బాస్ డి లీడ్. బౌలింగ్ లో రెండు వికెట్లు తీసిన డి లీడ్, బ్యాటింగ్ లోనూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 48 బంతుల్లో 72 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. నమీబియా బౌలర్లలో బెర్నార్డ్ స్కోల్జ్, రూబెన్ ట్రంపిల్‌మెన్, నికోల్ లోఫ్టీ ఈటన్ తలో వికెట్ తీసినప్పటికీ డచ్ బ్యాటర్లను అడ్డుకోలేకపోయారు. చేతిలో ఇంకా 12 బంతులు మిగిలి ఉండగానే నెదర్లాండ్స్ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించి టోర్నీలో తమ సత్తా చాటింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ రాణించిన బాస్ డి లీడ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కే అవకాశం ఉంది.

# ఆటలోనూ ఆదాయంలోనూ అగ్రస్థానం

- స్మృతి మంధాన దూకుడు
- ఆర్‌సీబీకి రెండోసారి డబ్ల్యూపీఎల్ టైటిల్
- రూ. 40 కోట్లకు చేరిన నికర ఆస్తి విలువ



**ముంబయి, ఫిబ్రవరి 11:** టీమిండియా వైస్ కెప్టెన్, ఆర్‌సీబీ సారథి స్మృతి మంధాన ఆటతో పాటు ఆదాయంలోనూ దూసుకెళ్తున్నారు. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026లో ఆర్‌సీబీని విజేతగా నిలిపిన ఆమె, నాలుగేళ్లలో జట్టుకు రెండో టైటిల్ అందించారు. అదే సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ కూడా సొంతం చేసుకోవడం విశేషం. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజయంతో పాటు డబ్ల్యూపీఎల్ ట్రోఫీ దక్కడంతో మంధాన బ్రాండ్ విలువ భారీగా పెరిగింది.

వ్యాపార వర్గాల అంచనా ప్రకారం 2026 నాటికి ఆమె నికర ఆస్తి విలువ రూ. 34 కోట్ల నుంచి రూ. 40 కోట్ల మధ్య ఉండొచ్చని సమాచారం. ఇది భారత మహిళా క్రికెటర్లలోనే అత్యధికంగా భావిస్తున్నారు. బీసీసీఐ గ్రేడ్ ఏ సెంట్రల్ కాంట్రాక్ట్‌తో పాటు మ్యాచ్ ఫీజులు, డబ్ల్యూపీఎల్‌లో ఆర్‌సీబీ నుంచి అందుతున్న రూ. 3.5 కోట్ల వేతనం ఆమెకు ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్నాయి. అంతేకాకుండా పలు అంతర్జాతీయ, దేశీయ బ్రాండ్ల ఎండార్స్‌మెంట్లతో కూడా కోట్లలో ఆదాయం వస్తోంది. ఆటలో స్థిరత్వం, అభిమానుల్లో క్రేజ్ పెరగడంతో స్మృతి మంధాన భారత మహిళా క్రికెట్‌లో ఆర్థికంగా అత్యంత విజయవంతమైన ఆటగాళ్లలో ఒకరిగా నిలుస్తున్నారు.

G న్యూస్ Telugu Daily

# మైథాలజీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కిరణ్ అబ్బవరం కొత్త సినిమా

## పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మాణం

### సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభం: నిర్మాతలు ప్రేరణ అరోరా, ఉమేష్ బన్సాల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** టాలీవుడ్ యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం మరో భారీ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపారు. ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఓ పాన్ ఇండియా సినిమాలో ఆయన నటించనున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల నేపథ్యంలో అద్భుతమైన విజువల్స్ తో ఈ చిత్రాన్ని మైథాలజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందించనున్నారు.

ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రాండ్ సెట్స్, బలమైన కథా ప్రపంచం, ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో సినిమాను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను సెప్టెంబర్ నెలలో ప్రారంభించాలని నిర్మాతలు ప్రణాళికలు రచిస్తున్నారు.

కథానాయిక ఎంపిక విషయానికి వస్తే టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ కు చెందిన పలువురు ప్రముఖ నటీమణుల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. సినిమా టైటిల్, దర్శకుడు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. భక్తి, భావోద్వేగాలు, డ్రామా, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాల సమ్మేళనంగా రూపొందుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# స్టైలిష్ లుక్‌తో హాట్ హాట్ గా హెబ్బా పటేల్

'ఎఫ్2' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్‌ను అందుకున్న నటి హెబ్బా పటేల్, దాదాపు పదేళ్లు గడిచినా ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం నిలుపుకుంది. చలాకీ నటన, పక్కింటి అమ్మాయి లాంటి సహజమైన ఇమేజ్‌తో యువతకు బాగా దగ్గరైన ఆమె, ఆ ఫ్యాన్‌బేస్‌ను ఇప్పటికీ నిలబెట్టుకుంటూ వస్తోంది. తాజాగా హెబ్బా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫోటో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో ఆమె స్ట్రాప్‌లెస్ డ్రస్‌లో ఎంతో గ్లామరస్‌గా, అదే సమయంలో గ్రేస్‌ఫుల్‌గా కనిపిస్తోంది. డ్రస్ పై భాగం డార్క్ షేడ్‌లో ఉండగా, కింద భాగం లైట్ పింక్ కలర్‌లో మృదువైన లేయర్లతో ఫ్లోయీ లుక్‌ను ఇస్తోంది. సైడ్‌లో ఉన్న పెద్ద ఫ్లవర్ డిజైన్ ఔట్‌ఫిట్‌కు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.ఓపెన్ హెయిర్‌లో సాఫ్ట్ కర్ల్స్, సింపుల్ మేకప్‌తో హెబ్బా సహజ అందాన్ని మరింత హైలైట్ చేసింది. మొత్తంగా ఈ లుక్ క్లాసీగా, ఆకట్టుకునేలా ఉండటంతో అభిమానులు ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గ్లామర్‌తో పాటు ఎలిగెన్స్‌ను బ్యాలెన్స్ చేస్తూ హెబ్బా మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది.

# వెంకీ కోసం హీరోయిన్ల వేటలో అనిల్

## లైన్ లో కీర్తి, పూజా, ఆషికా



దగ్గుబాటి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అనిల్ రావిపూడి పదో సినిమా అనౌన్స్‌మెంట్ ఇంకా బయటకు రాలేదు. ప్రస్తుతం క్యాస్టింగ్‌ను ఫైనల్ చేసే పనిలో ఉన్న అనిల్, ఇప్పుడే అధికారిక ప్రకటన ఇవ్వకుండా కాస్త వేచిచూడాలనే నిర్ణయానికి వచ్చారని ఇండస్ట్రీలో టాక్. ముఖ్యంగా ఓటీటీ డీల్స్ చర్చల దశలో ఉండటంతో, అవి క్లోజ్ అయిన తర్వాతే గ్రాండ్‌గా ప్రకటించాలని నిర్మాతలతో ఆయన క్లారిటీ ఇచ్చారట. గతంలో భారీ వసూళ్లు సాధించిన సినిమాలకూ డిజిటల్ ఒప్పందాల విషయంలో కొంత ఇబ్బంది ఎదురుకావడంతో, ఈసారి అలాంటి సమస్యలు రిపీట్ కాకూడదనే ఉద్దేశంతోనే అనిల్ రావిపూడి నెమ్మదిగా అడుగులు వేస్తున్నారని సమాచారం. ఇక క్యాస్టింగ్ విషయానికి వస్తే, హీరోయిన్ల ఎంపిక దాదాపు ఖరారైనట్టు వినిపిస్తోంది. వెంకటేష్ జోడిగా కీర్తి సురేష్ లేదా పూజా హెగ్డే పేర్లు పరిశీలనలో ఉండగా, ఫహద్ ఫాసిల్ పెయిర్‌గా ఆషికా రంగనాథ్ పేరు ఫైనల్ దశలో ఉందని టాక్. అనిల్ సినిమాల్లో హీరోయిన్ల అల్లరి కీలకంగా ఉండటంతో, ఈ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొంది. 2027 సంక్రాంతికి విడుదల లక్ష్యంగా రూపొందుతున్న ఈ మల్టీస్టారర్‌లో వెంకటేష్, ఫహద్ ఫాసిల్ బావబావమరుదులుగా కనిపించనున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. భీమ్స్ సంగీతంతో, అనిల్ రావిపూడి రెగ్యులర్ టీమ్‌తో తెరకెక్కనున్న ఈ ఎంటర్‌టైనర్ షూటింగ్‌ను నవంబర్‌కల్లా పూర్తి చేసి, డిసెంబర్‌లో ఫస్ట్ కాపీ సిద్ధం చేయాలనే టార్గెట్ పెట్టుకున్నారని సమాచారం.

# జోర్డాన్‌లో ఎన్టీఆర్ హై వోల్టేజ్ యాక్షన్..

## 'డ్రాగన్'పై భారీ ంచనాలు

### ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో శరవేగంగా షూటింగ్

### జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల: చిత్ర బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'డ్రాగన్'పై అభిమానుల్లో రోజురోజుకీ ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతుండగా ఎన్టీఆర్‌పై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని సమాచారం. ప్రశాంత్ నీల్ మార్క్ మాస్ ట్రీట్‌మెంట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఓ ప్రత్యేక చిత్రంగా నిలవాలనే లక్ష్యంతో దర్శకుడు స్క్రిప్ట్ నుంచి ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ జోర్డాన్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సమాచారం. ఆ పాటలో ఎన్టీఆర్ అద్భుతమైన డ్యాన్స్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ హైలైట్‌గా నిలవనుందని సినీ వర్గాల్లో వినిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ తొలి కలయిక కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# అట్లీతో బన్నీ భారీ ప్రాజెక్ట్.. తెరపైకి '42 రూల్స్' వివాదం

## అల్లు అర్జున్‌ను కలవాలంటే కళ్లలోకి చూడకూడదట!

### రాయల్ ఎన్‌ఫీల్డ్ మేనేజర్ కావేరి బారువా సంచలన వ్యాఖ్యలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2' తర్వాత మరో భారీ చిత్రానికి సిద్ధమయ్యారు. ఈసారి కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో చేతులు కలిపారు. వీరిద్దరి కలయికలో సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. 'జవాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటిన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

ఇదిలా ఉండగా అల్లు అర్జున్‌ను కలవడంపై ఇటీవల వచ్చిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌తో పాటు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ప్రముఖ రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్ స్ట్రాటజీ విభాగం మేనేజర్ కావేరి బారువా ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొని మాట్లాడుతూ అల్లు అర్జున్‌ను కలవాలంటే కఠినమైన నిబంధనలు ఉంటాయని చెప్పారు. మొత్తం 42 రూల్స్ పాటించాలని, ఆయన కళ్లలోకి చూడకూడదని, షేక్ హ్యాండ్ ఇవ్వకూడదని ముందుగానే తమకు సూచనలు వచ్చాయని ఆమె వెల్లడించారు.

ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో నెటిజన్లు సోషల్ మీడియాలో విభిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంటే మరికొందరు దీనిపై సరదా కామెంట్స్ చేస్తున్నారు. అయితే కావేరి బారువా చేసిన ఈ వ్యాఖ్యలు వాస్తవమా కాదా అన్న విషయంలో స్పష్టత రావాలంటే అల్లు అర్జున్ టీమ్ నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

